క్లుప్తంగా

చంద్రబాబు మేనిఫెస్టో నచ్చక..

● వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకుడు



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకుడు రాజు

పలమనేరు: గంగవరం మండలం మారేడుపల్లెకు చెందిన టీడీపీ నాయకుడు రాజు గురువారం స్థానిక ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. చంద్రబాబు ఆచరణ సాధ్యం కాని మేనిఫెస్టోను చూసి నచ్చక వైఎస్సార్‌సీపీలో చేరినట్టు ఆయన చెప్పారు. కార్యక్రమంలో గంగవరం మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, చంద్రప్ప పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేద్దాం

పలమనేరు: పట్టణంలో ఈనెల 4న శనివారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఎన్నికల ప్రచార సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సీఎం ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేసేందుకు పంచాయతీల వారీగా సమాయత్తం కావాలని, వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ముందుకుపోవాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన సీబీసీ



బహుమతులను అందజేసిన నిర్వాహకులు

పలమనేరు: పట్టణంలోని కార్నర్‌స్టోన్ చర్చిలో లైట్ ఆఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో వారం నుంచి సాగిన సీబీసీ కార్యక్రమం గురువారం ముగిసింది. విద్యతోపాటు సమాజ నిర్మాణంలో జ్ఞానం అనే అంశంపై వందమంది పిల్లలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో చర్చి పెద్దలు శామ్యూల్, సీబీసీ డైరెక్టర్ దివ్య, పాస్టర్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు ఓటు వేయండి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ నాయకులు

పెద్దపంజాణి: అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేసిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని సీఎం చేసేందుకు అందరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రెడ్డెప్ప, వెంకటేగౌడను గెలిపించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సలహాదారుడు డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి ఓటర్లను కోరారు. గురువారం రాయలపేట పంచాయతీలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటా కరపత్రాలతో ఓటర్లను కలిసి మాట్లాడారు. వైస్ ఎంపీపీ ఆంజమ్మ, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, ఎంపీటీసీ సరస్వతి, జిల్లా కార్యదర్శులు సుహేబ్, మాకయ్య, నాయకులు మునిరాజు, గుర్నాథరెడ్డి, పద్మనాభశెట్టి, హేమచంద్ర పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రచారం జోరు



గడ్డూరు కాలనీలో..

పలమనేరు: మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు గురువారం జోరుగా ప్రచారం చేశారు. గంటావూరు, గడ్డూరు కాలనీ, కొత్తపేట, ముత్తాచారిపాళెం, నీళ్లకుంట, నాగమంగళంలో చేసిన ప్రచారాల్లో కౌన్సిలర్లు సల్మా, షర్మిల, పెయింట్ రెడ్డి, రమేష్‌రెడ్డి, రాజేష్, పురుషోత్తం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గాలీవాన బీభత్సం



రామకుప్పం: మండలంలో గురువారం గాలీవాన బీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం 3 గంటలకు గాలీవాన ఒక్కసారిగా రావడంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. బీన్స్, అరటి, మామిడి తోటలు దెబ్బతిన్నాయి. మామిడికాయలు నేలరాలాయి. రామకుప్పం–వీ.కోట మార్గంలో భారీ వృక్షాలు నేలకొరగడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కెంపసముద్రం పరిధిలో రెండు విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

పలమనేరు : గురువారం మధ్యాహ్నం పలమనేరులో వర్షం కురిసింది. వాతావరణం సైతం చల్లబడింది. వేసవి దుక్కులకు ఈవర్షం అనుకూలంగా మారిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

బైక్ సహా కర్ణాటక మద్యం స్వాధీనం

రామకుప్పం: మండలంలో కర్ణాటక మద్యం అక్రమ రవాణా చేస్తున్న వీర్నమల గ్రామానికి చెందిన కనకరాజును అరెస్టు చేసి బైక్‌తో సహా 12 బీరు బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు.

ఎందుకింత కక్ష ‘బాబూ’?

- మండిపడుతున్న సామాజిక పింఛనుదారులు
- పింఛన్ల కోసం బ్యాంకుల ముందు పడిగాపులు
- ఖాతాలు లేనివారికి తప్పని తిప్పలు
- రూ.3వేలకు రూ.30 వసూలు చేస్తున్న ప్రైవేట్ సెంటర్లు



వి.కోట: పింఛనుదారులు, వారి సహాయకులతో కిటకిటలాడుతున్న స్టేట్ బ్యాంకు

పలమనేరు/బైరెడ్డిపల్లె/కుప్పం/శాంతిపురం/వి.కోట: ప్రతి నెలా ఒకటో తేదీ వేకువజామునే వలంటీర్లు తలుపు తట్టి పింఛన్ చేతిలో పెడుతుండడంతో వృద్ధులు ఆనందపడేవారు. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు వలంటీర్ల వ్యవస్థపై తన అనుకూల వ్యక్తులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వలంటీర్ల సేవలను ప్రజలకు దూరం చేయడంతో సామాజిక పింఛనుదారులకు కష్టాలు మొదలయ్యాయి. గత నెల సచివాలయాల వద్ద పడికాపులు కాసి పింఛన్లు పొందాల్సి వచ్చింది. మళ్లీ ఎన్నికల కమిషన్ ఆదేశాలంటూ ఈ నెలలో బ్యాంకు ఖాతాలకు పింఛను జమ చేశారు. దీంతో గురువారం ఉదయం నుంచే బ్యాంకుల వద్ద వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛనుదారులు బారులు తీరారు. బ్యాంకు ఖాతాలు లేని వారు మళ్లీ సచివాలయాలకు వెళ్లడం..అక్కడ పేరు లేదంటూ మళ్లీ బ్యాంకులకు వచ్చి ఇబ్బందులు పడ్డారు. కొన్ని ప్రైవేటు సీఎస్‌సీ కేంద్రాల్లో రూ.3వేల పింఛనుకు రూ.30 వసూలు చేశారు. ఇండియన్ బ్యాంకు, ఆంధ్రా బ్యాంకు, ఎస్‌బీఐ, గ్రామీణ బ్యాంకుల శాఖలు పింఛనుదారులతో కిటకిటలాడాయి. దూర గ్రామాల నుంచి మండల కేంద్రాలకు శ్రమలకోర్చి వచ్చిన పింఛనుదారులు చంద్రబాబు వల్లే తామీ కష్టాలు పడుతున్నామని శాపనార్థాలు పెట్టారు.

ఆ రోజులే మళ్లీ వచ్చినాయ్..



పింఛన్ తీసుకోవాలంటే మా ఊరి నుంచి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్యాంకుకు పోయినా. ఆడికిపోయినాక పని చేసేవాళ్లు లేరని పంపిచ్చేసినారు. మళ్లీ ఇంకోరోజు పోవాల.. ఇంతకుముందు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పింఛను కోసం పడిన కష్టాలే గుర్తుకొస్తాండాయి ఎర్రా సామీ.. భయమేస్తాంది.

–జయమ్మ, బైరెడ్డిపల్లె

కమిషన్ ఇచ్చి పింఛను తీసుకున్నా



చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పింఛన్ల కోసం పడిన తిప్పలే మళ్లీ పడుతున్నాం. వలంటీర్లు ఇంటికాడికొచ్చి పింఛను ఇచ్చేటప్పుడే చాలా బాగుండేది. ఇప్పుడు బ్యాంకులో తీసుకోవాలని చెప్తే పోయి పడిగాపులు కాసినాము. అయితే సిబ్బంది లేరని చెప్పారు. మళ్లీ బ్యాంకు దగ్గర్లోని బీసీ పాయింట్‌కు పోయి రూ.30 కమీషన్ ఇచ్చి పింఛను తీసుకోవాల్సిన వచ్చింది నాయనా. –వెంకటప్ప, బైరెడ్డిపల్లె

చంద్రబాబు హయాం నాటి కష్టాలు



నాకు వితంతు పింఛను వస్తోంది. టిఫిన్ కూడా చేయకుండా ఉదయం 10 గంటలకు బ్యాంకుకు వచ్చా. క్యూలో నిల్చుకుని నీరసంగా ఉంది. ఈ ఇబ్బందులు చూస్తాంటే ఇంతకుముందు చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పడిన కష్టాలే గుర్తొచ్చినాయి. పొద్దున నేను సచివాలయానికి వెళ్లినా. అక్కడ కాదని బ్యాంకు పోమని చెబితే ఈడికొచ్చినా. పింఛన్ల కోసం ఎన్ని కష్టాలు సామీ.. ఇప్పుడు తెలుస్తాంది మాకు వలంటీర్ల విలువ.

– చెంగమ్మ, చౌడేపల్లె, వీ.కోట.



బైరెడ్డిపల్లెలో బ్యాంకు వద్ద వేచిఉన్న వృద్ధులు



బైరెడ్డిపల్లె: బీసీ పాయింట్ వద్ద పింఛన్ల కోసం వేచి ఉన్న వృద్ధులు



శాంతిపురం: సప్తగిరి గ్రామీణ బ్యాంకు వద్ద బ్యాంకు కరస్పాండెంట్ల నుంచి పింఛను అందుకుంటున్న లబ్ధిదారులు

వలంటీర్ ఉంటే ఉదయాన్నే పింఛన్



నాకు మా వలంటీర్ ప్రతి నెలా 1వ తేదీ ఇంటి కాడికే వచ్చి పింఛన్ ఇచ్చేవాడు. ఇప్పుడేమో చంద్రబాబు దెబ్బకు బ్యాంకులకు రావాల్సి వచ్చిందని చెప్తాండారు. ఈ ఎండలో బ్యాంకు దగ్గరకు వచ్చినా. జనాలు ఉన్నారు. నీరసంగా ఉంది .క్యూలో నిలబడేదానికి కావడం లేదు. మా ముసలోళ్ల ఉసురు బాబుకు తగులుతుంది.

–తిప్పమ్మ, దయ్యాలపల్లె, వీ.కోట

మా ఉసురు తగలకపోదు



వలంటీర్లు ఉంటే ఇంటికాడే పింఛను ఇచ్చేవాళ్లు. ఇప్పుడు రెండు నెలలుగా పింఛన్ తీసుకునేకి నానా అగచాట్లు పడుతున్నాం. పోయిన నెల సచివాలయానికి వెళ్లి తీసుకున్నాను. ఈ నెల అక్కడికి వెళ్తే బ్యాంకులో జమ అయ్యాయని చెప్పారు. ఎండ, సెగలో గ్రామీణ బ్యాంకుకు వచ్చి కాచుకుని డబ్బులు తీసుకున్నా. చంద్రబాబుకు, ఆయన పార్టీకి నాలాంటి వాళ్లందరి ఉసురు తగలకపోదు.

– నడింపల్లి మునస్వామి, శాంతిపురం మండలం

బ్యాంకుల చుట్టూ తిరిగి అలిసిపోయినా



సచివాలయానికి పోయి పెన్షన్ అడిగితే బ్యాంకులో జమ అయ్యిందన్నారు. చెల్డిగానిపల్లెకు పోయి బ్యాంకులో అడిగితే డబ్బులు పడలేదన్నారు. మళ్లీ రాళ్లబూదుగూరు బ్యాంకు పోయినా అదే మాట చెప్పినారు. తీరా స్టేట్ బ్యాంకు పోయి అడిగితే నా పింఛన్ వి.కోటలోని బ్యాంకులో జమ చేసినట్టు చెప్పారు. ఎండలో ఇప్పటికే అలసిపోయాను. ఇంకా తిరిగే ఓపిక లేదు. రేపైనా పోయి పింఛన్ తెచ్చుకుంటా.

– మొరసనపల్లి యల్లప్ప, శాంతిపురం మండలం

ఇప్పుడు నరకం చూపిస్తున్నారు



చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు పింఛన్ తీసుకోవాలంటే పొద్దున్నుంచి సాయంత్రం వరకు పంచాయతీ ఆఫీసు లేదా గుడి కాడికి పోయి ఎదురు చూసేవాళ్లం. రెండు, మూడు రోజులు తిరిగితే గానీ చేతికి అందేది కాదు. ఐదేళ్లుగా ఆ తిప్పలు లేకుండా వలంటీర్లు ఇంటి కాడికే వచ్చి ఇస్తున్నారు. ఇప్పుడు మళ్లీ నరకం చూపిస్తున్నారు.

–సావిత్రమ్మ, బైరెడ్డిపల్లె

కుప్పం అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



బీడీ చేన్లులో పార్టీ శ్రేణులతో భరత్



భరత్‌కు హారతి ఇస్తున్న మహిళ,

కుప్పం రూరల్: కుప్పం అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భరత్ పునరుద్ఘాటించారు. గురువారం మండలంలోని బీడీ చేన్లు, నాయనూరు, పెద్దవంక గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో అందజేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా రెడ్డెప్పను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. కుప్పంలో నిజమైన అభివృద్ధి జరగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీకి అధికారం కట్టబెట్టాలని కోరారు. 35 ఏళ్లుగా ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నా చంద్రబాబు నియోజకవర్గం అభివృద్ధికి చేసిందేమీ లేదని, అదే జగనన్న రెవెన్యూ , పోలీసు డివిజన్లుగా చేయడంతోపాటు కుప్పంను మున్సిపాలిటీ చేశారని గుర్తు చేశారు.

మా ఆయనను గెలిపించరూ!

తన భర్తను గెలిపించాలని భరత్ సతీమణి దుర్గా పద్మిని ఓటర్లను అభ్యర్థించారు.. గురువారం ఆమె మండలంలోని నూలుకుంట, ఉప్పుకుంట, గరిగచీనేపల్లె మదనపురం, బండిశెట్టిపల్లెలో ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. తన భర్తను గెలిపిస్తే బడుగు, బలహీన వర్గాలకు మంచి చేస్తారని చెప్పారు.



ప్రచారం చేస్తున్న భరత్ సోదరుడు శరత్, బీసీ నేత భూపేశ్ గోపినాథ్

అన్న గెలుపు కోసం తమ్ముడు ప్రచారం

రామకుప్పం: కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ భరత్ సోదరుడు శరత్ తన సతీమణి విశృత, జిల్లా వైఎస్సార్ సీపీ నేత భూపేశ్ గోపినాథ్, స్థానిక వైఎస్సార్ సీపీ నేతలతో కలసి గురువారం రామకుప్పంలో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు. సామాన్య ప్రజలకు చేరువైన నవరత్నాల కార్యక్రమంకు కొనసాగింపుగా సీఎం జగన్ నవరత్నాల ప్లస్‌ను రూపొందించినట్లు చెప్పారు. తద్వారా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా కొంత నగదును పెంచినట్లు తెలిపారు. చంద్రబాబు మేనిఫెస్టోను జనం నమ్మడం లేదన్నారు. భరత్‌ను గెలిపించి కుప్పం చరిత్రను తిరగరాయాలని ఓటర్లను అభ్యర్థించారు. అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు మండలంలోని బందార్లపల్లె, వీర్నమల, చిక్కపల్లెతండా, ముద్దనపల్లె, విజలాపురం, కెంచనబళ్ల, సింగసముద్రం, బళ్ల పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, కో–కన్వీనర్ చంద్రారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, సర్పంచులు మోహన్‌నాయక్, రాజ్‌గోపాల్, నేతలు కుందనందనరెడ్డి, భాస్కర్‌నాయక్, జయప్ప, గోవింద్, చిన్నరాజునాయక్, తజీముల్ పాషా, యశ్వంత్ రెడ్డి, ప్రసాద్, జబీవుల్లా, తన్వీద్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల ఉసురు పోసుకుంటున్న చంద్రబాబు



వైఎస్సార్‌సీపీని గెలిపించాలని అభ్యర్థిస్తున్న పావనీగౌడ, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వి.కోట: తెలుగుదేశం అధినేత చంద్రబాబునాయుడు రాష్ట్రంలో సామాజిక పింఛనుదారులైన వృద్ధులు, వికలాంగులు, వితంతువుల ఉసురు పోసుకుంటున్నారని జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు అనుకూలురైన వ్యక్తులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి, ప్రజలకు వలంటీర్ల సేవలు అందకుండా చేయడంతో పింఛనుదారులు బ్యాంకులకు వెళ్లి పింఛన్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగనన్న ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందేలా చేస్తే, ఓర్చుకోలేని చంద్రబాబు ఆ సేవలను అందకుండా చేశారని దుయ్యబట్టారు. ఆయనకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. గురువారం మండలంలోని కొంగాటం పంచాయతీలోని గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా వెంకటేగౌడను, ఎంపీగా రెడ్డెప్పను గెలిపించాలని కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్ధిని వివరించారు. టీడీపీ పాలనలో ఎంతగా జన్మభూమి కమిటీలు దోచుకున్నాయో చెప్పారు. సర్పంచ్ అనితారెడ్డి, ఎంపీపీ యువరాజు దంపతులు, ఎంపీటీసీ కమల్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, కృష్ణమూర్తి, అమర్నాథ్, కోదండ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగవరం మండలంలో..

గంగవరం: వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రెడ్డెప్ప, వెంకటేగౌడను గెలిపించాలని కోరుతూ గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు పలుగ్రామాల్లో ప్రచారం చేశారు. గుండుగల్లు, కల్లుపల్లెలో పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు.



గుండుగల్లులో ప్రచారం చేస్తున్న నాయకులు

పింఛనర్లను బురిడీ కొట్టిస్తున్న టీడీపీ కార్యకర్త

బైరెడ్డిపల్లె : మండలంలోని లక్కనపల్లెకు చెందిన ఉమాశంకర్ టీడీపీ కార్యకర్త బ్యాంకు మిత్రగా కూడా వ్యవహరిస్తున్నాడు. ఈనెల పింఛన్లు ప్రభుత్వం ఇవ్వలేదని వృద్ధులకు, మహిళలకు మాయమాటలు చెప్పాడు. తమ వద్దకు ఆధార్ కార్డు తీసుకుని వస్తే తామే పింఛను ఇస్తామని చెప్పడంతో వృద్ధులు ఆధార్ కార్డు తీసుకెళ్లగా బయోమెట్రిక్ డివైజ్‌తో పింఛన్ల సొమ్ము అందజేసి కమీషన్ తీసుకుంటున్నాడు. దీంతో ఆగ్రహించిన వైఎస్సార్‌సీపీ నేతలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వృద్ధులను మోసగిస్తున్న టీడీపీ కార్యకర్తపై చర్యలు తీసుకోవాలని కోరారు.



టీడీపీ కార్యకర్త ఉమాశంకర్

భరత్, రెడ్డెప్ప గెలుపు కోసం..



కూతేగానిపల్లెలో ఓటర్లను అభ్యర్థిస్తున్న జెడ్పీటీసీ



ఉపాధి కూలీలను ఓట్లు అభ్యర్థిస్తున్న దండపాణి

శాంతిపురం: మండలంలోని 23 పంచాయతీలలో వైఎస్సార్ సీపీ నాయకులు గురువారం జోరుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లను వేసి కుప్పం ఎమ్మెల్యేగా భరత్, చిత్తూరు ఎంపీగా రెడ్డెప్పలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నాయనపల్లె, కూతేగానిపల్లెలో జెడ్పీటీసీ శ్రీనివాసులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణమూర్తి ప్రచారం చేశారు. రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి ఆధ్వర్యంలో నల్లరాళ్లపల్లెలో, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి బీరనకుప్పం, కదిరివోబనపల్లెలో ప్రచారం చేశారు. కడపల్లె చెరువులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. వెంకటేష్‌పురంలో రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దన్న, తుమ్మిశిలో వైస్ ఎంపీపీ పట్టాభి, స్థానిక సర్పంచ్ చంగమరాజు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ప్రచారం చేశాయి.

హామీల మాయలోడు బాబు



బైరెడ్డిపల్లె : దేవదొడ్డిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ



బైరెడ్డిపల్లెలో ఎన్నికల ప్రచారం చేస్తున్న డీసీసీబీ చైర్‌పర్సన్ రెడ్డెమ్మ

- ప్రజలను వంచించడంలో ఘనాపాటి
- కాపీ మేనిఫెస్టోతో మళ్లీ జిమ్మిక్కులు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ విమర్శ
- వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి కొనసాగింపు

బైరెడ్డిపల్లె: చంద్రబాబు ఓ హామీల మాయలోడని, ప్రజలను హామీలతో వంచించడంలో ఘనాపాటి అని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే వెంకటేగౌడ విమర్శించారు. ప్రజలను దగా చేసేందుకు ఈసారి కాపీ మేనిఫెస్టోతో ప్రకటించారని అపహాస్యం చేశారు. హామీలను 99 శాతం నెరవేర్చి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధిని చేతల్లో చూపిన జగనన్న కావాలో, మాయలోడు కావాలో ప్రజలు తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. గురువారం మండలంలోని దేవదొడ్డి సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ఆయన ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలతో ఓటర్లను పైవిధంగా అభ్యర్థించారు. చంద్రబాబు నాయుడు మాట్లాడితే సంపద సృష్టిస్తానంటాడని, తన 14 ఏళ్ల పాలన అంతా రెవెన్యూ లోటేనన్నారు. 2014లో రైతుల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన రుణ ఉపశమన పత్రాలు నాలుగ్గీసుకోవడానికి కూడా రైతులకు ఉపయోగపడలేదని ఎద్దేవా చేశారు. ఒకటో తేది వేకువజామునే వృద్ధులకు వలంటీర్లతో 97 శాతం మందికి పింఛన్లు తమ ప్రభుత్వం అందజేసేదని, వలంటీర్ల వ్యవస్థపై ఫిర్యాదు చేసి వలంటీర్ల సేవలను ప్రజలకు దూరం చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం పింఛన్లు ఎక్కడ ఇస్తారో తెలియక వృద్ధులు మండుటెండల్లో పడుతున్న అవస్థలు వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. నవరత్నాలతో ఇళ్ల ముంగిటకే పథకాల ఫలాలు అందించిన ఘనత జగనన్నదైతే, ఇళ్ల వద్ద సేవలను అందనీకుండా కడుపు కొట్టిన హీనుడు చంద్రబాబు అని దుయ్యబట్టారు. కరోనా కష్టసమయంలో కూడా ఎలాంటి సంక్షేమ పథకాలు ఆపలేదని గుర్తు చేశారు. మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో తనతోపాటు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని అభ్యర్థించారు. అలాగే బైరెడ్డిపల్లెలోని మహమ్మదీయవీధి, మాదిగవాడ, జవుకుపాళ్యం, నెహ్రూనగర్ వీధుల్లో డీసీసీబీ చైర్‌పర్సన్ మొగసాల రెడ్డెమ్మ ఎన్నికల ప్రచారం చేశారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎన్నికల పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, వైస్ ఎంపీపీలు రూప, నారాయణస్వామి, మండల కన్వీనర్ కార్తీక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు వెంకటేష్, రాజప్ప, రేణుక, క్రిష్ణారెడ్డి, బాలక్రిష్ణగౌడు, రవికుమార్, మమత, రోజా, ఎంపీటీసీలు జగదీష్, నాగరాజు, ధనలక్ష్మి, రవీంద్రమ్మ, భాస్కర్‌మొదలి, సుజాత, వైఎస్సార్‌సీపీ నాయకులు తబ్రాజ్‌బాషా, ఫైజుల్లా, షాకీర్, జయకుమార్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, వెంకటప్ప, కేశవులు, శ్రీనివాసులు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు



ఎంపీపీ రోజా

పలమనేరు: వేసవిలో భూగర్భ జలాలు మట్టం అడుగంటుతున్న దృష్ట్యా మండలంలో తాగునీటి సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీపీ రోజా అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వ సమావేశం నిర్వహించారు. అధ్యక్షత వహించి ఎంపీపీ మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికే పలమనేరును కరువు మండలంగా ప్రకటించిందని, ఇప్పటికే తాగునీటి కోసం ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుతానికి 11 గ్రామాల్లో నీటి సమస్య ఉందని గ్రామీణ నీటి సరఫరా ఏఈ వినీత్ తెలిపారు. ఇక్కడ నీటి రవాణా, టైఅప్‌లపై జిల్లా అధికారులకు వివరాలను సమర్పించామన్నారు.మండలంలో ఎక్కువగా టీబీ వ్యాధిగ్రస్తుల కేసులు నమోదవుతున్నాయని కొలమాసనపల్లె మెడికల్ ఆఫీసర్ అనూకి చెప్పారు. వైస్ ఎంపీపీ గజేంద్ర, విశ్వనాథరెడ్డి వైద్య, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

కుప్పం రూరల్: కుప్పం 33/11 కేవీ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా కుప్పం మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు రెస్కో ఎండీ ప్రభాకర్ చెప్పారు.

క్లుప్తంగా

దేవరెద్దుకు అంత్యక్రియలు



చౌడేపల్లె: మండలంలోని ఊటూరు గ్రామానికి చెందిన దేవరెద్దుకు గురువారం గ్రామస్తులు హిందూ సంప్రదాయ రీతిలో అంత్యక్రియలు నిర్వహించారు. దేవరెద్దుకు 30 సంవత్సరాలు ఉంటుందని గ్రామపెద్దలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ దేవరెద్దు బుధవారం రాత్రి మృతిచెందింది. విషయం తెలిసి పరిసర ప్రాంత ప్రజలు మృతిచెందిన దేవరెద్దుకు పూజలు చేసి నివాళులర్పించారు. రాజనాలబండలో ప్రతిఏటా శ్రావణమాసంలో నిర్వహించే తిరునాళ్లకు ముందుగా ఊటూరుకు చెందిన దేవరెద్దును రాజనాల బండపైకి తీసుకెళ్లడం ఆనవాయితీ. ప్రజాప్రతినిధులు, రాజనాల బండ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి మేళతాళాల నడుమ సంప్రదాయబద్ధంగా దేవరెద్దుకు వీడ్కోలు పలికి అంత్యక్రియలు నిర్వహించారు.

బంగారుపాళెంలో వర్షం



జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

బంగారుపాళెం: మండలంలో గురువారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉక్కపోతతో అల్లాడిన మండల ప్రజలు ఉపశమనం పొందారు. ఉదయం నుంచి ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజలు ఉక్కపోతతో అవస్థలు పడ్డారు. మధ్యాహ్నం 2.30 గంటలకు హఠాత్తుగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని మబ్బులు ఆవరించాయి. 45 నిమిషాల పాటు జోరు వర్షం కురిసింది. వర్షానికి గాలి తోడైంది. వర్షపు నీరు చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిపై ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. 10 నెలల తరువాత వర్షం కురవడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నేలరాలిన మామిడి

మండలంలో గురువారం సాయంత్రం గాలీవానకు మామిడి తోటల్లో కాయలు నేల రాలినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పాలేరు, శేషాపురం, మొగిలి గ్రామాల్లో పెనుగాలులకు కాయలు రాలిపోయాయన్నారు. పాలేరుకు చెందిన రైతులు సుబ్రమణ్యంరెడ్డి, యుగంధర్ మామిడి తోటలో 200 కిలోలు నేల పాలైయ్యాయని బాధితులు తెలిపారు. ఈ ఏడాది మామిడి తోటల్లో కాపు అంతంత మాత్రంగానే ఉందని రైతులు వాపోయారు. తోటల్లో కాసిన తక్కువ కాయలు అకాల వర్షానికి తోడు గాలులు వీచడంతో మామిడి రైతులు నష్టపోయారన్నారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: మండలంలో గురువారం సాయంత్రం అకస్మాత్తుగా పెనుగాలులు వీచాయి. మోస్తరు వర్షం కురిసింది. పెనుగాలులకు పల్లు చోట్ల చెట్లు విరిగి కరెంటు తీగలపై పడడంతో కరెంటు సరఫరాకు అంతరాయం కలిగింది. చిత్తూరు– అరగొండ ప్రధాన రహదారిలో ముత్తరపల్లె క్రాస్ మలుపులో భారీ చింతచెట్టు పెనుగాలులకు విరిగి రోడ్డుపై పడింది. దీంతో వాహనాలు, ప్రజలు రాకపోకలకు అంతరాయం కలిగింది. ట్రాన్స్‌కో ఏఈ ఆధ్వర్యంలో చెట్టును తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు.

తవణంపల్లె ఎంపీపీ ఉదారత



వాటర్ బాటిళ్లు అందజేస్తున్న ఎంపీపీ

తవణంపల్లె: గాజులపల్లె ఎస్‌జీబీ బ్యాంకు వద్ద ఎండలో పింఛన్ డబ్బులు కోసం నిరీక్షిస్తున్న వృద్ధులను చూసి చలించి వారి దాహం తీర్చడానికి అందరికి వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి అందజేసి తన ఉదారత చాటుకున్నారు. నేతలు రవిరెడ్డి, శివాజిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

హత్యాయత్నంపై కేసు నమోదు

చౌడేపల్లె : బోయకొండ క్రాస్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ నేత రఘుపతినాయుడుపై మంగళవారం రాత్రి జరిగిన హత్యాయత్నంపై బాధితుడి అక్క ఆదిలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ బోయకొండ క్రాస్‌కే చెందిన జె. సుబ్రమణ్యం, హరి, బాబులతోపాటు పరికిదొనకు చెందిన లక్ష్మీపతిపై కేసు నమోదు చేశామని వెల్లడించారు.

దళితుడిపై టీడీపీ నేతల దాడి

చౌడేపల్లె : నా భర్తను నాకళ్లముందే చితకబాదారని బాధితుడు శివ భార్య పవిత్ర గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాలు.. మండలంలోని కాగతి పంచాయతీ అన్నిపల్లెకు చెందిన శివ, పవిత్రలు కూలి పనులు చేసుకొంటూ జీవనం సాగిస్తున్నారు.బుధవారం మధ్యాహ్నం ఇంట్లో భార్యాభర్తలు మాట్లాడుకుంటూ ఉండగా అదే గ్రామానికి చెందిన టీడీపీ నేతలు గంగిరెడ్డి, సతీష్‌రెడ్డి, మరికొందరు కలిసి దాడికి దిగారు. కర్రలతో శివను చితకబాదారు. బాధితుడిని కుటుంబీకులు వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు అందిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. దళితుడిపై దాడి చేసిన టీడీపీ నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు.



పూతలపట్టు: బ్యాంకు వద్ద వేచివున్న పింఛన్‌దారులు



పాలకల సంతగేట్ ఎస్‌బీఐ వద్ద వేచివున్న వృద్ధులు



తవణంపల్లె: బ్యాంకు వద్ద వేచివున్న పింఛన్‌దారులు

బాబూ మాపై ఎందుకు కక్ష?

ప్రతి నెలా ఒకటో తేదీ వేకువజామునే వలంటీర్లు తలుపు తట్టి పింఛన్ చేతిలో పెడుతుండడంతో వృద్ధులు ఆనందపడేవారు. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు వలంటీర్ల వ్యవస్థపై తన అనుకూల వ్యక్తులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వలంటీర్ల సేవలను ప్రజలకు దూరం చేయడంతో సామాజిక పింఛన్‌దారులకు కష్టాలు మొదలయ్యాయి. గత నెల సచివాలయాల వద్ద పడిగాపులు కాసి పింఛన్లు పొందాల్సి వచ్చింది. మళ్లీ ఎన్నికల కమిషన్ ఆదేశాలంటూ ఈ నెలలో బ్యాంకు ఖాతాలకు పింఛను జమ చేశారు. దీంతో గురువారం ఉదయం నుంచే బ్యాంకుల వద్ద వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛన్‌దారులు బారులు తీరారు. బ్యాంకు ఖాతాలు లేని వారు మళ్లీ సచివాలయాలకు వెళ్లడం..అక్కడ పేరు లేదంటూ మళ్లీ బ్యాంకులకు వచ్చి ఇబ్బందులు పడ్డారు.



సదుం: ఇండియన్ బ్యాంకులో వేచివున్న వృద్ధులు

ఇండియన్, ఆంధ్రా బ్యాంకు, ఎస్‌బీఐ, గ్రామీణ బ్యాంకుల శాఖలు పింఛన్‌దారులతో కిటకిటలాడాయి. దూర గ్రామాల నుంచి మండల కేంద్రాలకు శ్రమకోర్చి వచ్చిన పింఛన్‌దారులు చంద్రబాబు వల్లే తామీ కష్టాలు పడుతున్నామని శాపనార్థాలు పెట్టారు. – సాక్షి నెట్‌వర్క్

మా ఉసురు తగలక మానదు..



ప్రతినెలా 1వ తేదీన ఠంఛన్‌గా వలంటీర్ ఇంటి కొచ్చి పింఛన్ ఇచ్చేవారు. చంద్రబాబు పుణ్యమాని ముసలి వయసులో బ్యాంకుల కాడికి వెళ్లాల్సి వస్తోంది. నా వయస్సు 80 సంవత్సరాలు. మా ఊరి నుంచి బ్యాంకుకు 7 కిలోమీటర్లు వెళ్లాల్సివస్తోంది. ఉదయం నుంచి బ్యాంకు దగ్గర పడిగాపులు కాస్తున్నాం. మమ్మల్ని ఇబ్బంది పెట్టిన చంద్రబాబుకు మా ఉసురు తగులుతుంది.

– సి.వెంకటముని, మతుకువారిపల్లె

మాగోడు తగులుతుంది బాబూ..



చంద్రబాబు తన అనుకూల వ్యక్తులతో ఎలక్షన్ కమిషన్‌కు వలంటీర్లపైన ఫిర్యాదు కారణంగా పింఛన్ల నగదుకు ఇబ్బందులు పడుతున్నాం. కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్యాంకులకు వెళ్లడానికి అవస్థలు పడాల్సి వస్తోంది. ఖాతాలో సొమ్ము జమ అయ్యిందోలేదో తెలుసుకోవడం.. తీసుకోవడానికి గంటల సమయం పడుతోంది. ఈ ఎండలకు మావల్లకావడం లేదు. వడదెబ్బ కొడుతోంది. మమ్మల్ని ఇబ్బంది పెడు తున్న చంద్రబాబు బాగుపడడు.

– శ్రీరాములు, నడిగడ్డ, సదుం

బాబుతోనే పింఛన్ కష్టాలు...



చంద్రబాబు ముసలోళ్లకు ఇచ్చే పింఛన్లపై పడ్డాడు. ఓట్లు అడగకుండా ఇదేమి నీచమైన పనిబాబూ. మాపై ఎందుకు నీకు అంత కక్ష బాబూ..మమ్మల్ని ఇంత కష్టాలకు గురిచేస్తున్న నీకు మా ఉసురు తగులుతుంది. నేను ఒకరి సాయం లేకుండా నడవలేను.. నాకు ఏ బ్యాంకులో ఖాతా లేదు. వైద్యం కోసం వెళ్లాల్సి ఉండగా డబ్బులు చేతికి అందక దిక్కుతోచని స్థితిలో ఉన్నాను. వలంటీర్లు ఉంటే ఇంటి వద్దకే తెచ్చి ఇచ్చేవాళ్లు. మమ్మల్ని పింఛన్ల కోసం ఇంత కష్టపడుతున్న నువ్వు బాగుపడవు. మా ఉసురు తగులుతుంది.

– వళ్లెమ్మ, టి.పుత్తూరు, తవణంపల్లె

మాలాంటోళ్లనా బాధ పెట్టేది బాబూ..



మాలాంటోళ్లకు ఒకటో తేదీ పొద్దుపుట్టక ముందే వాకిలి తట్టి వలంటీర్ పింఛన్ డబ్బులు ఇచ్చి వెళ్లేవాళ్లు. చంద్రబాబు పుణ్యాన పింఛన్ల పంపిణీకి అడ్డుపడి మా లాంటోళ్ల ఉసురు పోసుకుంటున్నాడు. నాకు మరొకరు తోడులేనిదే బయటకు వెళ్లలేని పరిస్థితి. పింఛన్ కోసం మండు టెండలో కూతురు సాయంతో మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్యాంకుకు వెళ్లాను. నడవలేని మాలాంటోళ్లకు బ్యాంకులో డబ్బులు వేస్తే ఎలా వెళ్లి తీసుకోవాలి. మాగోడు చంద్రబాబుకు తప్పకుండా తగులుతుంది.

– సుందరమ్మ, ముంగరమడుగు, బంగారుపాళెం

మందులకు డబ్బులు లేవు.....



పింఛన్ డబ్బులు బ్యాంకు ఖాతాలో పడతాయని సచివాలయ సిబ్బంది చెప్పారు. గురువారం పింఛన్ డబ్బుల కోసం పూతలపట్టు బ్యాంక్‌కు వెళ్లాను. బ్యాంకుకు వచ్చి పొద్దున నుంచి క్యూలో నిలబడ్డా. నా బ్యాంకు ఖాతాలో డబ్బులు పడలేదన్నారు. డబ్బులుంటేనే నేను మందులు కొనాలి, వలంటీర్లు ఉన్నప్పుడు ఒకటో తేదీ పొద్దునే నాకు డబ్బులు ఇచ్చేవాళ్లు. ఇప్పుడు ఏం చేయాలో అర్థం కాలేదు. నీకు మేమేం ఏం పాపం చేశాం చంద్రబాబు. మా గోడు తగులుతుంది.

––మునిరత్నం, చిన్నబండపల్లి, పూతలపట్టు

ఎందుకు మాపై కక్ష బాబూ..



ప్రతినెలా ఒకటవ తేదీ ఇంటి వద్దే వలంటీర్లు పింఛన్ ఇచ్చేవాళ్లు. వారిపైన చంద్రబాబు ఫిర్యాదు చేసి పింఛన్లు రాకుండా అడ్డుకోవడం దారుణం. బాబు పుణ్యమాని మండుటెండలో గతనెల సచివాలయం వద్దకు వెళ్లి పింఛన్ తెచ్చుకున్నాం. ఈ నెల బ్యాంక్‌కు పోయి తీసుకోమంటున్నారు. మాలాంటి నడవలేని ముసలివాళ్లు ఎట్లా పోవాల. మా ఉసురు నీకు తగులుతుంది చంద్రబాబు.

– భాగ్యమ్మ, వినాయకపురం, ఐరాల

అభివృద్ధి కేరాఫ్ వైఎస్సార్‌సీపీ

-రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలి
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ముస్లిం చిన్నారులతో మంత్రి పెద్దిరెడ్డి



ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరు: అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్‌గా నిలిచిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. గురువారం ఆయన పట్టణంలోని ఎంబీటీ రోడ్డు, కొత్తయిండ్లు, ఎల్‌ఐసీ కాలనీ, కొత్తపేట, సాయిబాబాగుడివీధి ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. ఇబ్బందుల్లో ఉన్న పలువురిని ఓదార్చారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డికి మహిళలు నీరాజనాలు పలికారు. మంత్రి కరపత్రాలు పంపిణీ చేసి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లలో జరగని అభివృద్ధిని ఐదేళ్లలో చేసి చూపిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని కొనియాడారు. రెండవసారి ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు ప్రచార కర్తలుగా ఉద్యమించి, పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్లు లలిత, నాగేంద్ర, రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, ఆవుల అమరేంద్ర, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించండి



చదళ్లలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ భాస్కర్‌రెడ్డి



పెద్దబెస్తపల్లెలో నేతల ప్రచారం



ఫజులుపేటలో ప్రచారం

పుంగనూరు: ఈనెల 13న జరగనున్న ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వైఎస్సార్‌సీపీ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని గెలిపించాలని ఆపార్టీ నేతలు గురువారం ప్రచారం నిర్వహించారు. మండలంలోని చదళ్లలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, స్థానిక నేతలు విజయ భాస్కర్‌రెడ్డి, బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అలాగే పట్టణంలో పీఆర్‌ఆర్ వారియర్స్ డాక్టర్లు శివ, శరణ్, వరదారెడ్డి, పీఎల్ శ్రీధర్, రామకృష్ణ ప్రచారం చేశారు. తిరుపతి రోడ్డులో పట్టణ పార్టీ కన్వీనర్ జయరాం, ముస్లిం యూత్ నేతలు, కౌన్సిలర్ కిజర్‌ఖాన్, అస్లాం మురాధి, మమ్ము, అఫ్రిద్, మాలిక్, నయాజ్, ఆసిఫ్, మన్సూర్ కరపత్రాలు పంపిణీ చేశారు. మేలుపట్లలో సుధాకర్‌రెడ్డి, దొరబాబుల ఆధ్వర్యంలో యూత్ ప్రచారం చేశారు.

సదుంలో..

సదుం: మండలంలోని ఊటుపల్లె, శీలయ్యగారిపల్లె, చెరుకువారిపల్లె, పాలమంద, బూరగమంద, అగ్రహారం ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ మైనారిటీ నేతలు ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఖాజాపీర్, ఖమ్రుద్దీన్, సయ్యద్‌బాషా, అంజాద్, మునాఫ్, బావాజి పాల్గొన్నారు.

సదుం పంచాయతీ పరిధిలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని సర్పంచ్ ఉషారాణి, బోయకొండ ఆలయ కమిటీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, కృష్ణయ్య ప్రచారం నిర్వహించారు.

పులిచెర్లలో..

పులిచెర్ల(కల్లూరు): అయ్యావాండ్ల పల్లె పంచాయతీ పెద్ద బెస్తపల్లెలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎంపీటీసీ పోకల చంద్ర, వెంకట రెడ్డెప్ప, ప్రభాకర్, చంగల్‌రాయులు, సురేష్ ప్రచారం నిర్వహించారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఫజులుపేటలో నేతలు కోటా వెంకటరమణ, సైఫుల్లాఖాన్, కుమార్, ముజీబ్, రవి, రఫీ, ముభారక్, బావాజీ, కాలేషా, రియాజ్, ఇంతియాజ్‌బాషా, ఆసిఫ్, హరీష్, సయ్యద్‌బాషా, బాలు, కరుణాకర్, రఫీవుల్లా, బి.బావాజీ, మహమద్‌అలీ, చిన్న ముభారక్ , బాబు, సోను ,ఎస్.ముబారక్ ప్రచారం నిర్వహించారు.

సానుభూతి కోసమే దాడి డ్రామా



మాట్లాడుతున్న అనూషారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి

పులిచెర్ల(కల్లూరు): రాబోవు ఎన్నికల్లో సానుభూతి కోసమే బీసీవై పార్టీ వారిపై వైఎస్సార్‌సీపీ శ్రేణులు సదుం మండలంలో దాడి చేశారని అసత్య మాటలు చెపుతున్నారని వైఎస్సార్‌సీపీ నేతలు అనూషారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి ఆరోపించారు. గురువారం మిట్టమీద రాచపల్లెలో వైఎస్సార్‌సీపీ నేత హేమసుందరరెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అనూషారెడ్డి మాట్లాడుతూ 2019లో తను పుంగనూరు శాసనసభకు టీడీపీ నుంచి పోటీ చేసినా ఎక్కడా తనకు ఇతర పార్టీలు ఎటువంటి ఇబ్బంది కలిగించలేదన్నారు. వైఎస్సార్‌సీపీ వారు వారి పాటికి ఎన్నికల్లో ప్రచారం చేసుకుంటూ పోయారన్నారు. ఇప్పటివరకు తనపై ఒక్క కేసు కూడాలేదన్నారు. ఇప్పుడు బీసీవై పార్టీ వారు ఇతర ప్రాంతాల నుంచి గూండాలతో దాడికి పాల్పడుతున్నారని ఆమె తెలిపారు. ఎన్నికల్లో గెలవలేని వీరు ఎమి చెప్పినా ప్రజలు నమ్మరన్నారు. శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని రాబోవు ఎన్నికల్లో పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీగా మిథున్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మురళీధర్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, శోభ, రెడ్డీశ్వరరెడ్డి, నాగరాజప్రసాద్, సర్పంచ్ ఉష, చంద్రశేఖరరెడ్డి, గోవిందరెడ్డి, లక్ష్మీపతి పాల్గొన్నారు.


బీసీవై అల్లర్లపై విచారణ

సదుం: ఎర్రాతివారిపల్లె, గొడ్లవారిపల్లె, రామాపురంలో ఇటీవల బీసీవై నేతలు చేసిన అల్లర్లపై ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కవిత విచారణ చేపట్టారు. గురువారం ఈ మేరకు ఘటనాస్థలాలను పరిశీలించారు. తహసీల్దార్ నారాయణ స్వామి, సీఐ కృష్ణారెడ్డి, ఎస్‌ఐ మారుతి పాల్గొన్నారు.

జగనన్నతోనే జనరంజక పాలన

- మాజీ ఎమ్మెల్యే లలితకుమారి

తవణంపల్లె: జగనన్నతోనే జనరంజక పాలన అందుతోందని వైఎస్సార్‌సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి అన్నారు. గురువారం మండలంలోని కట్టకిందపల్లె పంచాయతీలోని గ్రామాల్లో పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు హరిరెడ్డి, తవణంపల్లె ఎంపీపీ ప్రతాప్‌సుందర్‌రాయల్‌రెడ్డి, నేతలు విక్రమ్‌రెడ్డి, వినోద్‌కుమార్ గాంధీబాబు, రమణారెడ్డి, కిషోర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, పార్థసారథిరెడ్డి, మధుకుమార్, రంజిత్‌రెడ్డి, రఘు పాల్గొన్నారు. కట్టకిందపల్లెకు చెందిన టీడీపీ నాయకుడు నరసింహులుతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే లలితకుమారి ఆయనకు పార్టీ కండవా వేసి సాదరంగా స్వాగతించారు.



వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న లలితకుమారి

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం!



బంగారుపాళెం: ఓటర్లను అభ్యర్థిస్తున్న సునీల్‌కుమార్

- వైఎస్సార్‌సీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

బంగారుపాళెం: సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం చీకూరుపల్లె పంచాయతీ పరిధిలోని రామూర్తినగర్, కేజీ సత్రం, చీకూరుపల్లె గ్రామాల్లో మండల పార్టీ నేతలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు సునీల్‌కుమార్‌కు ఘనస్వాగతం పలికారు. ఆయన ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల జగనన్న పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. మంచి జరిగి ఉంటేనే ఓటు వేయండని అడుగుతున్న దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. చంద్రబాబు మేనిఫెస్టో ఆచరణ సాధ్యం కాదని, బూటకమని సునీల్‌కుమార్ అన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి చంద్రబాబు సిద్ధమయ్యారని విమర్శించారు. మరోసారి చంద్రబాబు మాటలకు మోసపోవద్దని పిలుపునిచ్చారు. జగనన్న ప్రజలకు మేలు చేసేలా 2014 మేనిఫెస్టో ప్రకటించారన్నారు. రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు స్వాతి, కోఆప్షన్ సభ్యుడు ఫిరోజ్‌అహ్మద్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు శరత్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చందురాయల్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రెడ్డెప్ప, మండల ఎస్సీ, బీసీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు నాగరాజ, దొరస్వామి, హిదాయత్, నేతలు శ్రీనివాసులు, రఘుపతిరాజు, షాకీర్, ఖాదర్‌బాషా, దామోదరం, జగదీష్, శైలేష్, ముబారక్, గోవిదస్వామి, పల్లికొండయ్య పాల్గొన్నారు.

ఫ్యాన్ దెబ్బకు సైకిల్ కుదేలవ్వాలి



ఐరాలలో సునీల్‌కుమార్ ప్రచారం



ఐరాలలో ఎన్నారైల ప్రచారం

ఐరాల: మీరు ఫ్యాన్ మీద బటన్ నొక్కే నొక్కుడుకు సైకిల్ కొట్టుకుపోవాలని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం మండల కేంద్రంలోని జెండామాను, మొరంపల్లె, పాతపాళ్యంలో ప్రచార నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ మోహన్, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, జెడ్పీటీసీ సుచిత్ర, మహిళ, శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజినల్ చైర్‌పర్సన్ శైలజాచరణ్‌రెడ్డి, కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, సర్పంచులు శాంతిసాగర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎంపీటీసీ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, పార్టీ నేతలు చలపతిరెడ్డి, పూజారి మోహన్‌రెడ్డి, రమాదేవి, ప్రభాకర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ధనంజయ, రామచంద్ర, ప్రసాద్, హరూన్, ప్రతాప్‌రెడ్డి, చిన్నారెడ్డి, రవీచంద్రరెడ్డి, ప్రసాద్, రాజేష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శేషాద్రి ప్రచారంలో పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి..

పేదల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టీడీపీ ముస్లిం కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. సునీల్‌కుమార్ 10 మంది ముస్లింలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

జగనన్నకు మద్దతుగా ఎన్నారైలు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా మండలానికి చెందిన ఎన్నారైలు ఆళ్ల రాజశేఖర్‌రెడ్డి, ఉపేంద్రకుమార్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, శ్రీనివాసులరెడ్డి కొట్లూరు, నందకుమార్‌రెడ్డి సునీల్‌కుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.



మొగిలి వెంకటగిరిలో నేతల ప్రచారం

మొగిలి వెంకటగిరిలో..

బంగారుపాళెం: మొగిలి వెంకటగిరిలో గురువారం రాత్రి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తులసీరామకృష్ణారెడ్డి, సర్పంచ్ దీప్తిరెడ్డి, ప్రకాష్, గోవిందస్వామి, బాలాజీ, గంగాధరం, కుమారస్వామి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్పను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.